శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం
మధిర- ఖమ్మం జిల్లా - 507 203.
ది. 25-07-2025 శ్రావణ మాసం మొదటి శుక్రవారం
నుంచి వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నందు పేదలకు
ప్రతి శుక్రవారం
అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేయబడినది.
ఇట్లు : అన్నదాన నిర్వహణ కమిటీ.
Cell: 9848677901; 9030278644; 9440005189; 9849964190

ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 9
పేజీలు : 3
శుక్రవారం, జులై 25, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పొంగిపొర్లుతున్న జంపన్న వాగు

### రాకపోకలు బంద్.. బారికేడ్లు ఏర్పాటు



**టి మీడియా, జూలై 24,తాడ్వాయి**

:ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో చింతల్ క్రాస్ వద్ద ఉన్న జంపన్న వాగు నిన్నటి నుండి పొంగిపొర్లుతుంది. మంగళవారం సాయంత్రం నుండి కురిసిన వర్షానికి మేడారం జంపన్న వాగు కొద్దదిగా తగ్గింది. కానీ నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద లో లెవెల్ బ్రిడ్జి ఉండడంతో రెండు రోజుల నుండి పొంగిపొర్లుతుంది. బుధవారం ఉదయం నుండి రాకపోకలు బంద్ అయ్యాయి. ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొంగలమ్మడుగు నీరు ఇప్పుడే చేరుతుంది. కొంగల మడుగు ఎక్కువ ప్రవహిస్తే ఈ రెండు ఆదివాసి గ్రామాలు జలదిగ్బంధంలో నిలిచిపోతాయి.

**హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి**

మేడారం జాతర పేరు మీద కోట్ల రూపాయలు డబ్బులు ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. తాత్కాలిక మరమ్మతులో పనులకు వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తుంది. మేడారం జాతరకు, జాతర అనంతరం ఎల్బాక, పడిగాపూర్ గ్రామాలకు, దానిపై నిరంతరం భక్తులు కూడా రావడానికి ఉపయోగపడుతుంది. ఇలా బహుళార్థ ప్రయోజనాలు కలుగుతాయి, కనక నార్లాపూర్ చింతల్ క్రాస్ వద్ద ఉన్న జంపన్న వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి గ్రామస్తులు, భక్తులు కోరుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం రాగానే ఎల్బాక, పడిగాపూర్ గ్రామాల ప్రజలు రాకపోకలు బంద్ అయి బిక్కుబిక్కుమంటూ గడపాల్సిన పరిస్థితులు. మంత్రి సీతక్క ఇట్టి విషయాన్ని పరిశీలించి చింతల్ క్రాస్ వద్ద గల జంపన్న వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి అని గ్రామస్తులు కోరుతున్నారు.

**పరిశీలించిన డిపిఓ**

మంగళవారం సాయంత్రం నుండి బుధవారం రాత్రి వరకు కురిసిన వర్షానికి మండలంలోని లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. మండలంలోని చింతల్ క్రాస్ వద్ద జంపన్న వాగు, ఊరట్టం వద్ద తూములవాగు పొంగిపొర్లాయి. దీంతో అక్కడికి గురువారం ములుగు జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ) దేవరాజ్ సందర్శించి జంపన్న వాగు ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఆ ప్రాంతంలోని పంచాయతీ కార్యదర్శులకు అలర్ట్ గా ఉండాలని సూచించారు. అవసరమైతే తప్ప బయటికి రావద్దని ప్రజలకు సూచించారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది కనుక గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా చేయాలని గ్రామపంచాయతీ అధికారులను సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు. అంతేకాకుండా మండలంలోని అధికారులు కూడా జంపన్న వాగు ముంపు ప్రాంతాల గ్రామాలను పరిశీలించారు. గుంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



## అర్థమయ్యే రీతిలో బోధించాలి

- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**టి మీడియా, జూలై 24,గోవిందరావుపేట:**

చదువే ఆయుధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సూచించారు. గురువారం గోవిందరావు పేట మండలం పసర గ్రామంలోని జెడ్పీ హెచ్ ఎస్ పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించి హాజరైన టీచర్ల వివరాలను రిజిస్టర్, అలాగే మధ్యాహ్న భోజనం కి సంబందించిన రిజిస్టర్ లని పరిశీలించారు. అనంతరం క్లాస్ రూం లకు వెళ్లి విద్యార్థులతో పలు అంశాల పైన మాట్లాడారు. అందరికి యూనిఫామ్స్, నోట్ బుక్స్ వచ్చాయా, మధ్యాహ్న భోజనం బాగుంటుంద.. మెనూ ప్రకారం పెడుతున్నారా లేదా అని.. అలాగే ఫుడ్ కమిటీ లో ఉన్న విద్యార్థులతో ప్రత్యేకంగా%ా% భోజనం నాణ్యత గురించి ఆరా తీశారు.9వ, 10 వ తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించి వంద శాతం అందరూ హైఎస్ట్ మార్క్ లు వచ్చేలా కృషి చేయాలన్నరు. ఏ ఏ విద్యార్థులు ఏ సబ్జెక్ట్ ల్లో వీక్ గా ఉన్నారో ఒక్కో విద్యార్థి ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వీక్ ఉన్న సబ్జెక్ట్ లను ఉపాధ్యాయులు రివిజన్ చేయాలన్నారు. ప్రతీ రోజూ విద్యార్థులు పాఠశాలకి వచ్చేలా మానటరింగ్ చేయాలన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహారీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని, ఆహారం తయారీ సమయంలో

మిగతా 2లో



## పీఎం శ్రీ నిధులతో గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలి

- **మోడల్ స్కూల్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ సెక్రెటరి**
- **కంప్యూటర్ ల్యాబ్ నిర్వాహణపై ప్రశంసలు**

**టీ మీడియా,జులై24, సింగరేణి (కారేపల్లి) :**

కారేపల్లి మోడల్ స్కూల్ ను రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితారాన సందర్శించారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాలయంలో తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంథాలయం, వంటగదులను ఆమె తనిఖీ చేశారు. మోడల్ స్కూల్‌లో కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యార్థులతో మాట్లాడారు. కంప్యూటర్ నాలెడ్జిని పరీక్షించారు. ల్యాబ్ నిర్వాహణతీరు పట్ల ప్రసంశలు కురిపించారు. ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ను అభినందలతో ముంచెత్తారు. మోడల్ స్కూల్‌లో అవసరాలను గుర్తించి వెంటన

మిగతా 3లో

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

- **మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**
- **సిసి రోడ్లన్నీ పూర్తి చేస్తాం**

**టీ మీడియా, జులై 24, ఖమ్మంబ్యూరో :**

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్థంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు 19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.పావలా కూడా ఎవరికీ ఇవ్వకుండానే మిగిలిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ,లి ఈ ప్రాంత ప్రజల పన్నులు, డబ్బు, ఈ ప్రాంత అభివృద్ధి కే ఇస్తున్నామన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ,లి మంత్రివర్యుల మార్గదర్శకాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని 3 డివిజన్లలో రూల్స్ ప్రకారం, న్యాయంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేశామన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారు



వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. .ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానిక కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# యువతకు మార్గనిర్దేశకులు మాజీ మంత్రి కేటీఆర్

**మంజుల మదన్‌లాల్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుక**

**టీ మీడియా,జులై24, సింగరేణి (కారేపల్లి) :**
తెలంగాణ రాష్ట్ర యువతకు మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మార్గనిర్దేశకులు అని బీఆర్ఎస్ వైరా నియోజవర్గ ఇంచార్జీ వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకను గురువారం దివంగత మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ స్వగృహలో బానోత్ మంజుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లు పంపిణిచేశారు. ఈసందర్భంగా బానోత్ మంజులమదన్‌లాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఐటి హబ్ గా మార్చి వేలాది మంది యువతకు ఉద్యోగాలు అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని దేశంలో అగ్రస్థానంలో నింపారని, తెలంగాణ ఐటీ అభివృద్ధి ఎనలేని కృషి చేసి ఐటీ బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని ప్రశంసించారు. కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదగనుందన్నారు. కారేపల్లి బస్టాండ్ సెంటర్‌లోని తెలంగాణ తల్లివిగ్రహం వద్ద పుట్టినరోజు వేడుకను జరిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాజీ జడ్పీటీసీలు వాంకుడోత్ జగన్ నాయక్, ఉన్నం వీరేందర్, మాజీ ఎంపీటీసీ జడల వసంత, తెలంగాణ ఉద్యమ నాయకుడు జడల వెంకటేశ్వర్లు, సోమందుల నాగరాజు, మైనారిటీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్, బీసీ సెల్ నాయకులు పేర్ని వెంకటేశ్వర్లు, నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, మణికొండ నాగేశ్వరావు, మాజీ సర్పంచ్‌లు అజ్మీర నాగేశ్వరరావు, జర్పుల హచ్చు నాయక్, బానోత్ మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్ జన్మదిన వేడుకలు

**-యువతకు ఆదర్శం ఆయన జీవితం**

**-బిఆర్ఎస్ మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న**

**టీ మీడియా, జూలై 24, పాలేరు ప్రతినిధి:**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలోజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు . అనంతరం భాషబోయిన వీరన్న మాట్లాడుతూ కేటీఆర్ దీర్ఘాయుష్కుడై ప్రజల సేవలో చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు కేటీఆర్ తెలంగాణ ఐటి రంగానికి బ్రాండ్ అంబాసిడరనీ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలిపిన మార్గదర్శకుడన్నారు ప్రజల కోసం జీవితాన్ని అంకితం చేసిన రాజకీయ దురంధరుడు. ఆయన నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగనుందని అన్నారు రామాయణంలో రాముడు చేసిన పరిపాలనలాగే, తెలంగాణలో రామరాజ్యం కోసం కేటీఆర్ నిస్వార్థంగా కృషి చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలుదాసు ఆంజనేయులు చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్, మేకలతండా మాజీ సర్పంచ్ బోడ హైమావతి, బీరోల మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, దమ్మాయిగూడెం మాజీ సర్పంచ్ ఆలస్యం నాగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షులు నాగన్న, జక్కుల వీరన్న, వేల్పుల సైదులు, ఎస్.కె పాషా, గంట కృష్ణ భూక్యా బద్రు, కొలిచలం శ్రీను సత్యనారాయణ,మోహన్,కొప్పుల ఉపేందర్ రెడ్డి, సంకీర్తన రెడ్డి, బాలకృష్ణ గౌడ్, కొప్పుల శ్రీనివాస్, రమేష్ , పులకాని చంటి,తనై ప్రకాష్, లపంగి రాములు, దారావత్ పంతులు, భాను రమేష్ , అశోక్ తదితర నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సింగరేణి సమస్యలప స్ట్రక్చర్ సమావేశం



**-సమావేశంలో మాట్లాడుతున్న జిఎం**

**టి మీడియా, జూలై 24, పినపాక ప్రతినిధి:**
సింగరేణి మణుగూరు ఏరియా సమస్యలపై గుర్తింపు సంఘం ఏఐటియూసి తో 4వ స్ట్రక్చర్ సమావేశం గురువారం జిఎం దుర్గం రామచందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగాఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ మాట్లాడుతూ, యాజమాన్యం మరియు కార్మిక సంఘాల మధ్య సహృద్భావం, సమన్వయం ఉంటే పారిశ్రామిక ప్రశాంతత ఏర్పడి నిరాటంకంగా ఉత్పత్తి జరగటానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. బొగ్గు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి, ప్రొడక్షన్/ ప్రోడక్టివిటీ కోసం మనమందరం సమిష్టిగా పని చేయాలని, ఇంకా మనకు పోటీగా ప్రైవేట్ సంస్థలు వస్తున్నాయని, మనము ఈ పోటీ ప్రపంచంలో పోటీని ఎదుర్కొనుటకు తగు ప్రణాళికలు రూపొందించుకొని వాటి స్థానం కోసం అందరం ప్రయత్నం చేయాలని ఆదేశించారు. సింగరేణి సంస్థ ఎప్పుడు అందరి కొరకు మేలు కలిగే నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం ఏఐటియూసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ఎప్పుడు మన సంస్థ అభివృద్ధికి మరియు మనుగడ కోసం చూస్తుందని, సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితముగా సాధించుటకు యూనియన్ సహకరిస్తుందని తెలిపారు.ఈ స్ట్రక్చర్ సమావేశంలో డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్, ఎస్ ఓ టు జిఎం ఎం శ్రీనివాస చారి , పీకే ఓసి ప్రాజెక్టు అధికారి లక్ష్మీపతి గౌడ్ , కే. చంద్రశేఖర్, ఏజిఎం (ఐఈడికె)సిహెచ్. సీతా రాంబాబు , డిజిఎం(పర్సనల్), డివై.సిఎంఓ ఎం. జ్యోతిర్మయి, డిజిఎం(కేసిహెచ్‌పి) మధన్ నాయక్ ,డిజిఎం(సివిల్) జి. శివ ప్రసాద్, ఏఐటిౌయూసి స్ట్రక్చర్ కమిటీ సభ్యులు మేకల ఈశ్వర్ , జి. పుల్లారావు , ఎస్ఈ(ఈ%డ%ఎం) ఎన్ మధుసూధన్ , కేపియాజి రక్షణ అధికారి మధుబాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్ , డివై.ఎస్ఈ(సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్ , సీనియర్ పర్సనల్ అధికారి వి రామేశ్వర రావు , ఎంటి ట్రైనీ( సిస్టమ్స్) శ్రీకర్ తేజ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు లేకుండా యూరియా సరఫరా చేయాలి

**వ్యవసాయ అధికారులకు వినతి**

**టీ మీడియా,జులై24,సింగరేణి- వైరా:-**
ఖరీఫ్ సీజన్లో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఎరువులు సరఫరా లో సహకార సంస్థలు పట్టాదారు పాస్ పుస్తకాలు, ఆధార్ కార్డు జిరాక్స్ లు తీసుకోవడం సరైనది కాదని, రైతులకు అవసరమైన యూరియా ఇతర ఎరువులు సరఫరా లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సహాయ వ్యవసాయ సంచాలకులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ ఎరువుల కోసం రైతులు వారి కుటుంబ సభ్యులు క్యూలైన్లలో నిలబడి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందిన్నారు. ప్రైవేటు దుకాణాలలో యూరియా ను కొందామన్న దొరకడం లేదన్నారు. వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో ముమ్మరంగా వరి నాట్లు సాగు అవుతున్న నేపథ్యంలో ఎరువులు సరఫరా లో కోత లేకుండా చూడాలని కోరారు. ప్రభుత్వం సహకార సంఘాలు, సోసైటి లకు యూరియా సరఫరా చేసి ఒక రైతుకు నెలలో ఒకసారి మాత్రమే యూరియా ఇవ్వడం జరుగుతుందని, ప్రైవేటు ఎరువుల దుకాణాలకు యూరియా సరఫరా చేస్తే సొసైటీ ల మీద భారం పడదని, ఎరువుల సరఫరా లో ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు,మహిళ రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ బొంతు సమత , కౌలు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు యనమద్ది రామకృష్ణ,కురుకుంట్ల శ్రీనివాసరావు,మాడపాటి మల్లిఖార్జున్, శీలం నారాయణరెడ్డి,అమరనేని కృష్ణ, ఎస్ కె పాషా,మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## కేటీఆర్ పుట్టినరోజు సంబరాలు

**టీ మీడియా ,జులై 24 ,పాలేరు ప్రతినిధి పాలేరు:**
ఖమ్మం రూరల్ మండలం పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి పిలుపు మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ పెద్దతండా సెంటర్ లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో పేరం వెనకటేశ్వర్లు, గుండెబోయిన దరగయ్య, అక్కినేపల్లి వెంకన్న ముత్యం కృష్ణారావు లక్ష్మణ్ నాయక్, గూడా సంజీవరెడ్డి,నారపాటి రమేష్ వెంపటి ఉపేందర్, అట్లూరి వీరబాబు, మట్టా వెంకటేశ్వర్లు మొర్రిమెకాల నాగేశ్వరావు, తేజవత్ బాలు నాయక్, బండి సతీష్ సుంచు జానకిరాములు, గణపారపు శ్రీనివాస్, దామాల రవి శంకరరాజు, శీలం ,సురేష్, కోకిల రామారావు బానోత్ కృష్ణ, గడ్డం వీరన్న, ఏపూరి తరుణ్ అఖిటివరుణ్, కొట్టె రాజేష్, గొర్రె నవీన్,మేకల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**టి మీడియా, జూలై 24, పినపాక ప్రతినిధి:**



బూర్గంపాడు మండలంలోని మొరంపల్లి బంజర మీసేవ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు మరియు టీజీటీఎస్ డిస్టిక్ మేనేజర్ తో కలిసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇతనికి లో భాగంగా మీ సేవ కేంద్రంలో ప్రజలకు నాణ్యమైన సేవలు అందుతున్నాయా? సిబ్బంది పనితీరు, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులపై ఎలా స్పందిస్తున్నారు మరియు సమయపాలన పాటిస్తున్నారా లేదా అన్న విషయాలను పరిశీలించారు. మీసేవ కేంద్రంలో ఉన్న రికార్డులను, ఫైలింగ్ విధానాలను ఈ సందర్భంగా తనకే చేశారు. అదేవిధంగా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త సేవలపై మీసేవ సిబ్బంది నీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ముడిపడి ఉన్న మీ సేవ కేంద్రాలు ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. దీనిలో భాగంగా ప్రజలకు వేగవంతమైన సేవలు, సౌకర్యాలు కల్పించాలన్నారు. మీసేవ కేంద్రాలలో నిర్వాహకులు అదనంగా రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## పీఎం శ్రీ నిధులతో

వాటిని సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. సైన్స్ ల్యాబ్, గ్రంథాలయలను పరిశీలించి వాటి స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. పరికరాలు బయట కనిపించకుండా ఉండటాన్ని గమనించారు. పరికరాలు విద్యార్థులకు కనబడేలా ఉంచాలని సూచించారు. గ్రంథాలయంలో విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంచే మరిన్ని పుస్తకాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడిగే స్థలంలో ఫ్లోరింగ్ టైల్స్ పగిలి ఉండటాన్ని గమనించి వాటిని వెంటనే మరమ్మత్తులుచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పీఎం శ్రీ మోడల్ స్కూల్ పథకం క్రింద మోడల్ స్కూళ్లలో గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలన్నారు. రాష్ట్రంలో పీఎంశ్రీ మోడల్ స్కూల్ పథకంలో 116 పాఠశాలలో ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. దీనిలో లైబ్రరీ గ్రాంట్స్‌తో గ్రంథాలయాల అభివృద్ధి, విజ్ఞానాన్ని పెంచే పుస్తకాలు, మ్యాగజైన్లు పిల్లలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట పాఠశాల విద్యాడైరక్టర్ నవీన్‌నికోలస్, అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) శ్రీజ, శిక్షణా కలెక్టర్ స్వరూప్‌శర్మ, అడిషనల్ డైరక్టర్ రాజీవ్, సమగ్రశిక్షా జాయింట్ డైరక్టర్లు మదన్‌మోహన్, వెంకటనర్సమ్మ, వరంగల్ ఆర్జేడీ సత్యానారయణరెడ్డి, డీఈవో సామినేని సత్యనారాయణ, తహశీల్దార్ అనంతుల రమేష్, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, ఆర్ఐ సామినేని నర్సింహరావు, మోడల్ స్కూల్ ఏఎంవో మంజరి, సెక్టోరియల్ అధికారి రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రేమ్ కుమార్ ఇలియేట్, కస్తూర్బా ఎస్‌వో జీ. ఝాన్సీసౌజన్య, ఏఈ లు నాగయ్య,రాజేశేఖర్ తదితరులు పాల్గొన్నారు.